కథ

# 'జయానందలహరి'



కె.వి రాజు

అతనికి తెలుసు. జయ ఎలాగూ వస్తుంది. భోజనం చెయ్యమని అడుగు తుంది. తను అక్కరలేదంటాడు. బ్రతిమలాడుతుంది. ససేమిరా తను ఒప్పుకోడు. కళ్లనీళ్లు పెట్టుకుని తన తప్పు ఒప్పుకొని క్షమించమని అడుగుతుంది. అంత తేలిగ్గా జయను క్షమించకూడదు. అందుకే మౌనంగా ఉండిపోయాడు.

'మిమ్మల్నే! భోజనం వడ్డించాను. రమ్మంటున్నాను' అంది తిరిగి జయ ఆనందరావు గొంతు పెగల్చుకుని నాకు ఆకలిగా లేదు' అన్నాడు ఇటువాడు అటువైపు తిరిగి


వెంటనే జయ అడిగింది ఎందుకు ఆకలిగా లేదు అని

ఆనందరావు జవాబు చెప్పడానికి కంగారు పడ్డాడు. నిజంచెబితే ఇంకేమ యినా ఉందా? కొంపలంటుకుంటాయి. వెంటనే అబద్ధం చెప్పేవాడు. 'ఒంట్లో బాగాలేదు...ఆకలిగా లేదు' అని

సాయంత్రం వరకూ బాగా ఉన్నట్టు ఉండి రాత్రయ్యేసరికి హఠాత్తుగా ఆరోగ్యం బాగా లేకుండా పోయిందా? నేను తినను. అలిగాను...తినదల్చుకోలేదు' అని సూటిగా చెప్పొచ్చుగదా!' అంది జయ ఆనందరావు గతుక్కుమన్నాడు. తన బలహీనత ఏమిటో జయకు బాగా తెలుసు. పట్టుమని పదినిముషాలు ఆలస్యం అయినా ఆకలికి తట్టుకోలేని తాను ఆకలిగా లేదు. అంటే జయ ఎలా నమ్ముతుంది. నిజం చెబితే తాను లోకువయిపోతాడు. ససేమిరా నిజం చెప్పకూడదని భీష్మించుకుని మౌనవ్రతం అవలంబించాడు.

'మీరు తినకపోతే నేనూ తిననని మీకు తెలుసుగదా! అంతపట్టింపు వచ్చిందంటే నేనేమీ తీసిపోయేదాన్ని కాదు... ఎన్నాళ్లిలా ఇంట్లో తినకుండా బయట తినివస్తారో అదీ చూస్తాను' అని కళ్లు చీర చెంగుతో వత్తుకుంటూ' బొత్తిగా నేనంటే మీకు లక్ష్యం లేకుండా పోతున్నది. అయినా ఏం అన్నానని అలిగి పడుకోవాలి! ఇంట్లో అవసరాలు పెరుగుతున్నాయి కదా: దండగమారి ఖర్చులెందుకు? అన్నాడు గాని మీ డబ్బు మీ ఇష్టం వచ్చినట్టు చేసుకోండి. అడగటానికి నేనెవరిని? ఈ కొంపలో ఏది ఏమయిపోతే నాకు కావాలి గనుక!' అంటూ ముక్కుచీదుకుంటూ వెళ్లి పోయింది.

ఆనందరావు గుండెలు పిరికిగా కొట్టుకున్నాయి. భార్య అన్నమాటల్లో యదార్థం లేకపోలేదు అనిపించింది. ఉదయం లేచింది మొదలు రాత్రి పడుకోబోయేవరకు ఒక



క్షణం కూడా ఖాళీగా ఉండకుండా ఇంటెడు చాకిరీ చేస్తూ ఒక్క నాడు కూడా తన బాధ ఫలానా అనిచెప్పలేదు. ఉదయం ఆదరాబాదరా లేచి స్నానాది కార్యక్రమాలు ముగించి అందరికి టిఫిన్లు పెట్టి తనకు పిల్లలకూ క్యారియర్లు సర్దిపెట్టి పంపించి ఇంటి నిండా పేరుకుపోయిన బట్టలు ఉతికి ఆరేసి, ఇస్త్రీ కూడా తానే చేసి ఖాళీ సమయం వృధాకాకుండా ఇంట్లో ఉన్న కుట్టుమిషను మీద ఇరుగుపొరుగు వాళ్లకు ఫాల్సూ, జాకెట్లు కుట్టిపెట్టి వేడినీళ్లకు చన్నీళ్లు తోడుగా అంతోయింతో తనూ సంపాదిస్తూ, ప్రతిపైసా పొదుపు చేస్తూ మరీ తప్పని ఇంటి అవసరాలకు మాత్రమే ఖర్చు చేస్తూ జయ చేస్తున్న త్యాగం ముందు తాను స్వార్థపరుణ్ణే అనిపించిది. తన చేతిమీదుగా డబ్బు మంచి నీళ్లలా ఖర్చయిపోతూనే ఉంటుంది. ఆ ఖర్చుకు ఒక అర్థం, ఆలోచనా ఉండవు, నలుగురు స్నేహితులు కలిస్తే చాలు. ఉబ్బి తబ్బిబ్బిపోయి పోతాడు....వాళ్లు అదను చూసుకుని ఆనందరావును పొగడత్తతో అందలానికి ఎక్కించేస్తారు. ఆనందరావు కది ఎంతో గర్వకారణం. పదిమంది తనను పొగడుతుంటే తనకంటే ఘనుడు ఈ లోకంలో ఎవరయినా ఉన్నారా అని తెగ సంబర పడిపోతుంటాడు.

ఆనందరావు లేచి భోజనానికి వస్తాడేమోనని జయ చాలా సేపు చూసింది... వచ్చే సూచనలేమీ కనుపించడం లేదు. ఇవాళ సాయంత్రం జరిగిందంతా ఆమెకు ఒక పీడకలగా తోచింది.. ఇన్నాళ్లు తమ వైవాహిక జీవితంలో ఎప్పుడో చెదురుమదురుగా రెండు మూడు సందర్భాలలో తప్ప ఎన్నడూ భర్త నను సంప్రదించకుండా ఏ పనీ చేయలేదు. చాలా ఓర్మితో, సహనంతో ఆమె తన భర్త అలవాట్లన్నీ క్రమంగా మాన్పించగలిగింది. సంసారజీవితం అనే బండికి భార్యా భర్తలిద్దరూ ఒకరినొకరు అర్థం చేసుకుంటూ అపుడపుడు చిన్న చిన్న మనస్పర్థలు తలెత్తినా సర్దుకుపోతే ఏ గొడవా ఉండదని నమ్మినతాను అనేక సందర్భాలలో భర్త చర్యలను సహిస్తూ వచ్చింది. గిట్టనివాళ్లు అనేకమంది బంధువులు స్నేహితులు తన భర్త ప్రవర్తన గురించి తనకు చెడుగా చెప్పినప్పుడు కూడా పట్టించుకోలేదు. సరికదా: ఎన్నడూ అదేమిటి? ఇదేమిటి? అని ఆమె ఏనాడూ నిలదీసి అడగలేదు. పెళ్లయిన నాలుగేళ్ల దాకా కాపురమే లేదు. అప్పటికి ఆనందరావుకు ఉద్యోగం లేదు. ఉద్యోగం దొరికి కాపురం పెట్టిన తర్వాత క్రొత్తలో ఆనందరావు ప్రవర్తన జయకు అర్థమయ్యేదికాదు. రాత్రి పది, పదకొండు, పన్నెండు గంటల ఇలా

ఆనందరావు లేచి భోజనానికి వస్తాడేమోనని జయ చాలా సేపు చూసింది. వచ్చే సూచనలేమీ కనుపించడం లేదు. ఇవాళ సాయంత్రం జరిగిందంతా ఆమెకు ఒక పీడకలగా తోచింది. ఇన్నాళ్లు తమ వైవాహిక జీవితంలో ఎప్పుడో చెదురుమదురుగా రెండు మూడు సందర్భాలలో తప్ప ఎన్నడూ భర్త నను సంప్రదించకుండా ఏ పనీ చేయలేదు. చాలా ఓర్మితో, సహనంతో ఆమె తన భర్త అలవాట్లన్నీ క్రమంగా మాన్పించగలిగింది.

కాలనియమం లేకుండా ఇంటికి వచ్చేవాడు. తాను అడగకుండానే స్నేహితులనో, సినిమాలనో, ఏం తోచక క్లబ్బులో కూర్చున్నాను అనో ఏదో ఒక సంజాయిషీ ప్రయోజనం శూన్యం తప్ప కలహాలు వచ్చే ప్రమాదం ఉంది. మరో విశేషమేమంటే పెళ్లయిన కొత్తలో ఆనందరావు సిగరెట్లు విపరీతంగా కాల్చేవాడు. రోజుకు ఎంతలేదన్నా, నాలుగయిదు ప్యాకెట్లు ఖాళీ అయిపోతూ ఉండేవి. బ్రెయిన్ సరిగా పనిచేయడం లేదనే వాడు. మూడ్ బాగా లేదనేవాడు. త్రాగుడు, పేకాట, అమ్మాయిల పిచ్చి వంటి అలవాట్లు ఉన్నట్టు సరయిన దాఖలాలు లేవు. ఈ విషయంలో ఆనందరావు పడిన జాగ్రత్త అటువంటిది.

కాని ఎన్ని అలవాట్లు ఉన్నా కొన్ని సందర్భాలలో జయకు ఆనందరావు నిజం చెప్పేశేవాడు పెళ్లికాకముందు సాగించిన ప్రేమాయణాలు, ఎవరిని ఎలా యుక్తితో బోల్తా కొట్టించాడో, ఒకోసారి ఎలాంటి ప్రమాదాలు ఎదుర్కొన్నాడో, తన పరిచయం కోసంఆడపిల్లలు ఎలా పడి చచ్చేవారో కూలంకషంగా భార్య మెచ్చుకుంటుందనో, లేకపోతే తన హీరోయిజమ్ ఏమిటో ఆమెకు తెలియాలనో పూసుగుచ్చినట్టు మరీ చెప్పేవాడు. ఇష్టం లేకపోయినా అతను చేసిన ఘన కార్యాలన్నీ, విని జయ నవ్వి ఊరుకొనేది. ఇదేమిటి పిచ్చి ముఖం! అసూయతో ఏడవాల్సింది పోయి నవ్వి ఊరు కుంటుంది' అనుకొనేవాడు భార్య అమాయకత్వానికి నిజానికి అమాయకుడయిన ఆనందరావు.

స్త్రీ విషయంలో ఆనందరావు బలహీనత ఏమిటో జయకు బాగా తెలుసు అదొక్కటే ఆయువుపట్టు. ఎంత కోపంలో ఉన్నా ఆనందరావు మంచులా కరిగింపచేయగల అద్వితీయమయిన శక్తి ఆమెకు ఉన్నది. ముగ్గురు పిల్లలు కనినప్పటికీ జయలో అందం ఆవగింజంత అయినా తగ్గలేదు. పిల్లలు ఉన్నారని ఎవరినా చెబితే తప్ప ఆమెకింకా పెళ్లికాలేదన్నా నమ్మడానికి ఆస్కారం ఉన్న సహజ సౌందర్యం ఆమెది. ఆనందరావుని ఒకోసారి ఉన్నత్తుణ్ని చేసే ప్రక్రియ ఒకోరాత్రి



ఒకో విధంగా ఆమె చేసుకునే అలంకరణ ఒంటిలోని సొంపులన్నింటికీ ఒక్క కొలిక్కి తెచ్చుకుని, ముగ్ధ మనోహర సౌందర్యాతిశయంతో ఆమె ఏ అజంతా సుందరిలాగో, అప్సరాంగన లాగో, గంధర్వకన్య మాదిరిగానో తన ఎదుట నిలబడగానే తలుపులు గడియవేయేలేదన్న విచక్షణ కూడా లేకుండానే ఆనందరావు అదంతాతిరేకంతో ఆమెను గాఢంగా కౌగలించుకుని, ఆమె వెచ్చని కౌగిలిలో ప్రపంచాన్నే మర్చిపోయేవాడు భర్త అభిరుచి తెలిసిన స్త్రీ జయ. అలాంటి సందర్భాలలో భర్తకు మనఃపూర్వకంగా సహకరించేదే తప్ప ఏనాడూ ఎదిరించి, విసిరికొట్టి, చిరాకుపడి అతని ఆవేశాన్ని తగ్గించాలని, అతని కోర్కెలను చంపేయాలని కోరుకొనేది కాదు. ఆనందరావు స్త్రీ వశ్యుడు. జయకిది ఆలస్యంగా అర్థం అయిన విషయం. అతను అర్థరాత్రి ఇంటికివచ్చినా, స్నేహితులు, క్లబ్బులు అని అబద్ధం చెప్పినా అసలు కారణం ఇది. కొత్తలో భర్త స్వభావాన్ని అర్థం చేసుకోలేక తాను మానసికంగా ఎన్నో ఇబ్బందులకు గురయ్యింది. చీటికీ మాటికీ కారణం లేకుండా చిరాకు పడటం. కోరి కోరి అడిగినా కావలసినవి తేకపోవడం తనే మాత్రం మాసిన బట్టలతో కనిపించినా తలదువ్వుకుని పువ్వులు పెట్టుకోకపోయినా చిరాకుపడి ఏదేదో తనలో తానే గొణుక్కుని పిచ్చిగా జుట్టు పీక్కోవడం, అరవడం జయకు విచిత్రంగా తోచినా ఆమె మేధకు స్ఫురించిన ఒకే ఒక కారణం. వినేవాళ్లకు అపహాస్యంగా తోచవచ్చుగానీ, ఆనందరావు కళాతృష్ణ గల మానవుడు ఆ తృష్ణలో అతను నిరంతరం తపించిపోయే ఒక అభాగ్యజీవి. కళారాధన అతని హృదయంలో చోటుచేసుకున్న ఒక తపస్వి కాముకుడు, స్త్రీ లోలుడు అనే చెడ్డ బిరుదులను తన భర్తకు అన్వయించుకోవడానికి ఆమె మనసు సుతరామూ అంగీకరించలేదు. అతను కాముకుడు. స్త్రీ లోలుడు అనే చెడ్డ బిరుదులను తన భర్తకు అన్వయించు కోవడానికి ఆమె మనసుసుతరామూ అంగీకరించలేదు. అతను కాముకుడు , స్త్రీలోలుడు అయి ఉంటే ఈ పవిత్ర మయిన భారతావనిలో అలాంటి విలాస పురుషులకు తమ శరీరాలను అమ్ముకుని బ్రతికే అభాగినులకేం కొదువ లేదు. పెళ్లయిన తర్వాత అటువంటి చెడు లక్షణాలేమీ ఆమెకు తన భర్తలో కనుపించలేదు. తన అలంకరణ విషయంలో ఎలాంటి లోపం కనుపించినా ముందు నచ్చచెప్పేవాడు. వింటే సరేసరి లేకపోతే కనిసం తనను తాకనయినా తాకేవాడు కాదు. చీర సింగారించుకోవడం మొదలు మేకప్ అయ్యే పర్యంతం ఏ కలర్ బ్లౌజు మేచ్ అవుతుందో అన్నీ దగ్గరుండి చేయించేవాడు. క్రమంగా ఆనందరావు తనకు లొంగివచ్చాడు. ఇదివరకటి అలవాట్లు ఇప్పుడులేవు. ఆలస్యాలు లేవు. సిగరెట్లు పూర్తిగా మానేశాడు. కాని ఎన్ని చేసినా జయవల్ల కాని పనల్లా భర్తతో వృధా ఖర్చులు మానిపించలేకపోతున్నది.

వృధా ఖర్చు అనుకోగానే జయకు, భర్త తన కోసం ప్రత్యేకించి కొని తెచ్చిన గ్రీన్ కలర్ షిఫాన్ సిల్కుచీర గుర్తుకొచ్చింది. నిజంగా తను తిరస్కరించినందుకు అతను ఎంతగానో బాధపడి ఉంటాడు. నిజమే! తనకు ఎన్నాళ్లుగానో అలాంటి చీర కట్టుకోవాలని అంది. ఆ విషయం ఆనందరావుతో నాలుగయిదు సార్లు చెప్పింది. బహుశా తన కోరిక భర్త మనసులో కదులాడుతూ ఉండవచ్చు. అవకాశం వచ్చింది. డబ్బు చేతికి అందింది. తనను సర్ ప్రయిజ్ చేద్దామని ముందుగా తనతో సంప్రదించకుండా సరాసరి బజారుకు వెళ్లి కొనుక్కువచ్చాడు. ఆ చీరకట్టుకుని మేకప్ అయి తన ముందు నిలబడితే చూడాలని బహుశా భర్త గారి ఆకాంక్ష అయి ఉండవచ్చు. అంత మాత్రాన ఆలోచనలేకుండా త్రిప్పి కొట్టి మాట్లాడగానే పౌరుషం వచ్చి వాపసు చేయడానికి తీసుకువెళ్లినవాడు వెళ్లినట్టే వెనక్కు తిరిగివచ్చాడు. ఆ పార్శిల్ ఇంకా టేబుల్ మీదనే ఉన్నది. దీనాతిదీనంగా నన్నుకట్టుకోవా అని తన వంక చూసి ప్రాధేయపడుతున్నట్టు అనిపించింది. దాంతోపాటు తెచ్చిన పూలూ, పండ్లు, స్వీట్సూ, నిస్సహాయం గావూ బ్రతుకింతేనా అని బిక్కముఖం వేసుకుని తన వంకచూస్తున్నట్టు అనిపించింది.

నిజంగా ఆనందరావు నిద్రపోతున్నాడో, నిద్రోపోతున్నట్టు నటిస్తున్నాడో జయకు అర్థంకాలేదు. అలిగిన చిన్న పాపాయిలా ఒక పక్కకు తిరిగి మరీ పడుకున్నాడు. దగ్గరగా వెళ్లి ప్రక్కనే కూర్చుంది. ఆనంద రావు చెవి దగ్గర గునగునలాడింది. చలనం లేదు. మృదువుగా అతని బుగ్గ మీద ముద్దుపెట్టింది. అటు పక్క ఇటు తిరిగి పడుకున్నాడుగాని కళ్లు తెరవలేదు. జయ ఒక్కక్షణం ఆలోచించి మంచం దిగివెళ్లి చాపా, దిండూ తెచ్చుకుని గచ్చుమీద పరిచింది.

గదిలో ఆనందరావు అలిగిపడుకున్నాడు. పిల్లలు హాల్లో మంచాల మీద నిద్ర పోతున్నారు. రాత్రి పదకొండు గంటలయ్యింది. నిశ్శబ్దం రాజ్యం చేస్తున్న వాతావరణంలో జయ మెల్లగా లేచింది. టేబుల్ మీద ఉన్న పార్శిల్ విప్పింది. మెర్క్యురీలైట్లు వెలుతుర్లో ఆ చీర మరింత శోభాయమానంగా మెరిసిపోతున్నది. బోర్డరు చాలా బాగుంది. పది నిమిషాల్లో డ్రెస్సింగ్ టేబుల్ ముందు నిలబడి, మేకప్ అయి రెడీ అయ్యింది. జడనిండా పూలు తురుముకుంది. అసలే సౌందర్యరాశి...ఆమె సహజ సౌందర్యానికి తోడు అలంకరణ మరింత వన్నె రావడంతో పసిడికి పరిమళం అబ్బినట్టు ఉంది...యాధృచ్ఛికంగా ఉంచాడో, ఉద్దేశపూర్వకంగా ఉంచాడో తెలియదు గాని, సెంట్ బాటిల్ కూడా అక్కడే ఉంది. జయ దాని మూత తీసి బట్టలకు పులుముకొంది ఫ్యానుగాలికి పరిమళం గదంతా వ్యాపిం చింది. అలంకరణ విషయంలో తాను తృప్తి చెందిన తర్వాత గదిలోకి వచ్చి రెండు మూడు శబ్దాలు చేసింది.

నిజంగా ఆనందరావు నిద్రపోతున్నాడో, నిద్రోపోతున్నట్టు నటిస్తున్నాడో జయకు అర్థంకాలేదు.

అలిగిన చిన్న పాపాయిలా ఒక పక్కకు తిరిగి మరీ పడుకున్నాడు. దగ్గరగా వెళ్లి ప్రక్కనే కూర్చుంది. ఆనంద రావు చెవి దగ్గర గుసగుసలాడింది. చలనం లేదు. మృదువుగా అతని బుగ్గ మీద ముద్దుపెట్టింది. అటు పక్క ఇటు తిరిగి పడుకున్నాడుగాని కళ్లు తెరవలేదు.

జయ ఒక్కక్షణం ఆలోచించి మంచం దిగివెళ్లి చాపా, దిండూ తెచ్చుకుని గచ్చుమీద పరిచింది. పైన రుయ్యి మని ఫ్యాన్ తిరుగుతుంటే ఆ గాలికి 'కునేగా మరికొళుందు' పరిమళం

# మయూరాల ముచ్చట్లు



మన జాతీయ పక్షి నెమలి. అందమైన మయూర నృత్యం అందర్నీ అలరిస్తుంది. నార్త్ ఇండియాలో ఎక్కువగా కనబడతాయి. పైగా దాన్ని వారు పెంచుకుంటారు. నెమలి కేవలం ప్రణయ నృత్యమేకాక ఇంకా ఎన్నోరకాల డాన్సులు చేస్తుంది సుమా! ఏడాదిలో ఒకే ఒక్కసారి వీటికి మేటింగ్ సీజన్ ఉంటుంది. ఆడ నెమలిని ఆకర్షించటం కోసం మగది పడరాని పాట్లు పాడ్తూ పురివిప్పి నాట్యం చేస్తుంది.

అలా గెంతుతూ తన పింఛాన్ని ఆడదానికి తగిలిస్తుంటుంది. అలా లైట్‌గా టచ్ చేస్తూ 588 మీటర్ల వ్యాసార్థంలో ఇంకో మగ నెమలిని రానీయకుండా తగిన భద్రతా చర్యలు చేపడ్తుంది సుమా! ఇంకో మగది వచ్చిందో దానితో కుస్తీ పట్టి, అది బలహీనమైంది అయితే తోకముడిచి పారిపోయేలా చేస్తుంది. ఇక తన అహంకారం అహంభావాన్ని చూపటం కోసం కూడా డాన్స్‌చేస్తుందది. వేరే నెమలి, పావురం, ఉడత లాంటి ప్రాణులు తను తినే ఆహారం
సమీపానికి వస్తే చాలు తన విరోధాన్ని, అహంభావాన్ని ప్రదర్శిస్తుంది. ఇది ప్రణయ నృత్యం అని భ్రమపడ్తాం కానీ తన కోపం, అహంకారాన్ని ప్రదర్శించేదే సుమా. వాటిని తన డాన్స్‌ద్వారా తరిమేసే ప్రయత్నం చేస్తుంది. రెక్కల్ని తటతటలాడిస్తుంది. ముక్కు తెరిచి ముందుకి ఉరికి తన తడాఖా చూపించే యత్నం చేస్తుంది. జూన్ నించి ఆగస్టు దాకా జతకట్టే సమయంలో ఆడనెమలి లేకున్నా అది ఆడ్తూ గెంతుతూనే ఉంటుంది. చాలాచిన్నగా బోలెడంత సేపు సాగే నృత్యం. ప్రేమను అలా తన బుడిబుడి అడుగుల నృత్యంతో వ్యక్త పరుస్తుందన్నమాట. హఠాత్తుగా శత్రువు మీదపడ్తే, తప్పించుకునే ఉపాయం తోచక పోతే పింఛాన్ని బాగా ఎత్తి జోరుగా నాట్యం చేస్తూ దురాక్రమణ భ్రాంతిని కల్గిస్తుంది. శత్రువు కాసేపు దాన్ని గమనించి దాడి నిలుపుచేస్తుంది. అంతే నెమలితటాలున అక్కడ్నించి పారిపోతుంది. ఒక నెమలి ఆడితే ఇంకో నెమలి కూడా సరదాగా దానితో నృత్యం చేస్తుంది.

చూశారా ఒక ప్రాణిగా తన నృత్యాన్ని ఎన్ని రకాలుగా ప్రదర్శిస్తూ భావాల్ని ఒలికిస్తుందో నెమలి!!

## ప్రేమికులారా, ప్రేమించండి!

యువతీయువకులతో నిండివున్న ఓ ఆఫీసులో ఒక బోర్డు వేలాడదీశారు. అందులో ఇలా వుంది... "పని చేసి జీతం సంపాదించుకుంటూ వుంటే, ప్రేమించుకునేందుకు బోలెడు అవకాశాలొస్తాయి. కానీ... ప్రేమ మీదే కనుక ధ్యాసను వుంచినట్లయితే, జీతం కూడా చేతికి అందదు. అందుకని అన్నిటి కన్నా ముందుగా పనినే ప్రేమించాలి!"

## మరీ ఇంతిదా?

"సరోజా! మన చుట్టుపక్కల ఇళ్ల వారందరూ తమ తమ కుక్కలను ఆనంది ఇంటికి ఎందుకు తీస్కెళ్తున్నారు?" ఆశ్చర్యపోతూ అడిగింది రాణి.

"ఆనంది ఇంట్లోని కుక్కకు ఈ రోజు స్వయంవరమట!"

శంకరానికి భార్యతో గొడవ వచ్చింది. విసిగిపోయిన శంకరం, పక్కనే వున్న చీరను తీసి, "దీన్ని ఫ్యానుకు బిగించి,

## ఉరేసుకుంటా!

ఉరేసుకుంటానంతే!" అన్నాడు కోపంగా, భార్య, "అరెరె! అంత అన్యాయంగా మాట్లాడకండీ! ఇది మరీ కొత్త చీరే సుమా!" అంది, చల్లగా.

నాసికా రంధ్రాలను ఛేదించి వేస్తున్నది. ఆనందరావు అపర ప్రవరాఖ్యుడూకాదు, అభినవ బుశ్యశృంగుడూ కాదు. ఓరకంటి కనిపెట్టి మరీ చూశాడు. జయ నిద్ర అభినయిస్తున్నది. ఫ్యాన్ గాలికి ఆమె చీర చెంగు నిస్సహాయంగా ప్రక్కకు తొలగింది. ఉచ్ఛ్వాస నిశ్వాసాల మధ్య ఆమె బిగుతయిన వక్షోజాలు రెండూ ఎగిసిపడుతూ ఆనందరావు వివశత్వం చెందడానికి దోహదపడ్డాయి. అతని శరీరంలో అతనికి తెలియకుండానే గుబులు పట్టుకొస్తున్నది. గుండెలు విపరీతంగా కొట్టుకుంటున్నాయి.

నర నరాల్లో విద్యుత్ ప్రవహిస్తున్నది. కాని అహం అడ్డొచ్చి కొంచెం సేపు తత్తారం చేసి ఇంక చేసే ఓపిక నశించి మంచం దిగి క్రిందికి వచ్చి జయ పక్కనే కూర్చుని ఆమె చుబుకాన్ని ఆప్యాయంగా స్పృశించి 'సారీ జయా! అయాం వెరీ సారీ' అని దగ్గరకు లాక్కున్నాడు.

నిజంగానే జయకట్టుకున్న షిఫాన్ సిల్కుచీర సిగ్గువిడిచి ప్రక్కకు జారిపోయిది...